వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే అవకాశం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా
సంప్రదించవల్సిన పోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 111 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ బుధవారం- 18 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## ఆ నిబంధన సరికాదు'- ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



★ దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే ఎక్కువగా ఉంటే ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని సుప్రీం వ్యాఖ్య

★ పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

ఢిల్లీ : చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు సంబంధించి ప్రసూతి సెలవుల విషయంలో

## పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి'

### దాడిని ఖండించిన భారత్

❖ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శ

❖ పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని డిమాండ్



ఢిల్లీ : అఫ్ఘానిస్థాన్ లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. సైనిక స్థావరంగా ఏమాత్రం సమర్థించుకోలేని ఆస్పత్రిపై దాడి చేసి, పెద్ద సంఖ్యలో పౌరుల ప్రాణాలను బలిగొనడం అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య అని మండిపడింది. ఈ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శించింది. ఈ హేయమైన చర్య ప్రాంతీయ శాంతిభద్రతలకు ప్రత్యక్ష ముప్పని పేర్కొంది. అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సరిహద్దు వెలుపల హింసకు పాల్పడటం పాక్ బరితెగింపు ధోరణికి అద్దంపట్టిందని ధ్వజమెత్తింది. ఆస్పత్రిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని మిగతా..2లో

## ఇరాన్ యుద్ధం.. భారత్ జోక్యం చేసుకుంటే పరిస్థితులు సద్దుమణుగుతాయి

అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు.



ఢిల్లీ : అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంలో తన అధికారిక పర్యటన (మార్చి 4 నుంచి 7) ముగించుకుని తిరిగి వెళ్లిన అలెగ్జాండర్ స్టబ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. మధ్యప్రాచ్యంలో 18 రోజుల సంఘర్షణ ప్రపంచ విపత్తుగా మారకుండా నిరోధించడం కోసం భారత్ తన ప్రత్యేక స్థానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు అమెరికా, ఇరాన్ మధ్య శాంతి మధ్యవర్తిత్వం చేయడంలో భారతదేశం సహాయపడగలదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభిప్రాయపడ్డారు. 'మనందరికీ మిగతా..2లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు



★ పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.

★ ముఖ్యమంత్రి హార్వర్డ్ లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్: దానం నాగేందర్ తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ స్పీకర్ ఆయనకు

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క



● మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే..

● అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

● మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు.

● బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళన

హైదరాబాద్ : తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. మిగతా..2లో

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

● తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు.

● రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు.



హైదరాబాద్: రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మిగతా..2లో

## ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!:



వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు.

"రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు. మిగతా..2లో

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్: 'మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు మిగతా..2లో

## జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ



★ వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్ అని... విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు.

★ అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేశామని

## గ్యాస్ నిల్వలు ఉన్నాయి


## ఇండక్షన్ స్టవ్స్ వాడేలా చూడాలి

### రానున్న రోజుల్లో గ్యాస్ దొరకదేమోనన్న టెన్షన్ మాత్రం ప్రజల్లో ఉంది.

సీఎం సమీక్షలో పాల్గొన్న పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు

రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవన్న సీఎం

మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి



అమరావతి : పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ సరఫరాపై ప్రభావం పడింది. ఇప్పటికి ఇళ్లలో వాడుకునే సిలిండర్లపై లేకున్నా కమర్షియల్ సిలిండర్ల కొరత కొనసాగుతోంది. అయితే రానున్న రోజుల్లో గ్యాస్ దొరకదేమోనన్న టెన్షన్ మాత్రం ప్రజల్లో ఉంది. దీంతో అందరూ గ్యాస్ సిలిండర్ల కోసం గోడౌన్లు, గ్యాస్ కేంద్రాలకు క్యూ కడుతున్నారు. ఇదిలావుంటే ఈకేవైసీ, ఓటీపీల ద్వారా మిగతా..2లో

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా



● పప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

● ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.

అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా,

మొదటి పేజి తరువాయి

## జగన్ చేయగలిగింది బాబు ఎందుకు
# చేయలేకపోతున్నాడనే చర్చ

అమరావతి: తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఒంగోలు నియోజకవర్గ కేడర్‌తో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్... కూటమి ప్రభుత్వంపై తన విమర్శనాస్త్రాలకు మరింత పదును పెట్టారు. వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్ అని... విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు. తమ ఐదేళ్ల పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేశామని గుర్తు చేశారు. సుమారు రూ. 2.7 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి చేరవేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే అప్పులు రూ. 3.30 లక్షల కోట్లు దాటాయని విమర్శించారు. జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు? అనే చర్చ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానం సాగుతోందని, అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అవినీతి కోసమే వారు అధికారంలో ఉన్నారని, ఎన్నికల హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఈ భేటీలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు చెందిన 'అభయ హస్తం' నిధులను కూడా వాడుకుందని, మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు. తాము శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు ఇస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు కూడా కేటీఆర్ పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ప్రచారంలో ప్రపంచంలోనే అందరికంటే ముందుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారో ఆత్మపరిశీలన చేసుకోవాలని ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళనగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

## ఇరాన్ యుద్ధం.. భారత్ జోక్యం చేసుకుంటే
# పరిస్థితులు సద్దుమణుగుతాయి

కాల్పుల విరమణ అవసరం. భారత్ నిజంగా ఇందులో జోక్యం చేసుకోగలదా అని నేను ఆలోచిస్తున్నాను. పరిస్థితులను చక్కదిద్దడానికి విదేశాంగ మంత్రి జైశంకర్ కాల్పుల విరమణకు పిలుపునివ్వడం మనం చూశాం' అని స్టబ్ అన్నారు. భారత్‌కు అటు అమెరికా, ఇజ్రాయెల్‌తోనూ, మరోవైపు ఇరాన్‌తోనూ స్నేహ సంబంధాలున్నాయని గుర్తు చేశారు. ఇరు పక్షాలు న్యూఢిల్లీ పట్ల నమ్మకంగా ఉంటాయని అన్నారు కాగా, ఈ సమస్య నుంచి ప్రపంచాన్ని భారత్ మాత్రమే కాపాడగలదని అమెరికాకు చెందిన అనుభవజ్ఞుడైన వ్యూహకర్త, విశ్రాంత యూఎస్ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ కూడా అభిప్రాయపడ్డారు ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడటానికి భారతదేశం వైపు చూడాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బహిరంగంగా సలహా ఇచ్చారు. అమెరికా క్షిపణి నిల్వలు తరిగిపోతున్నాయని, మరోవైపు చమురు సంక్షోభం పెరుగుతోందని, వీటిని నివారించడానికి దౌత్యపరమైన నిష్క్రమణే ఏకైక మార్గమని మాక్‌గ్రెగర్ హెచ్చరించారు. 'యుద్ధం ఆగాలంటే.. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీకి ఫోన్ చేయాలి' అని సూచించారు.

## ఈ అమ్మాయిలు నిజం కాదు..
## వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక

బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు. పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు. క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం
## నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు

అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. తీర్పు తప్పుగా ఉన్నప్పటికీ, తాము స్పీకర్‌ను గౌరవిస్తున్నామని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ పార్టీ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, బాల్క సుమన్‌లపై దాడులు జరిగాయని, హరీశ్ రావు క్యాంపు కార్యాలయం, తన క్యాంపు కార్యాలయంపై కూడా దాడులు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఇచ్చింది 11 వేల ఉద్యోగాలే అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జాబ్ క్యాలెండర్ ఉత్తుత్తి క్యాలెండర్ అయిందని విమర్శించారు. ఏ గ్రామంలో అయినా సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి హార్వర్డ్ లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్స్ ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. గట్టిగా అడిగితే బెదిరింపులు తప్ప ఏమీ లేదని అన్నారు. ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇటుక పెట్టలేదు కానీ కూల్చివేతలు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు కూడా వదలడం లేదని అన్నారు.

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం...
# కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

మాజీ ఎమ్మెల్యే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే పార్టీ ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసి పరిస్థితిని చక్కదిద్దుతున్నారని, గతంలో టెస్టులకు భయపడి పారిపోయిన వారు ఎవరో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. ఒకవైపు పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేయడం, మరోవైపు మండలిలో మహేశ్ కుమార్ గౌడ్ విసిరిన ఈ 'డ్రగ్ టెస్ట్' ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి.

## ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు
## ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!: షర్మిల



ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు. "రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా నడిపిస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే, వైసీపీ ఎంపీల మద్దతును వెంటనే ప్రకటించాలని ఆమె స్పష్టం చేశారు.

# గ్యాస్ నిల్వలు ఉన్నాయి - ఇండక్షన్ స్టవ్స్ వాడేలా చూడాలి

మొదటి పేజి తరువాయి

గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా, ప్రజలు ప్యానిక్ కాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్స్ లభ్యత పెరిగేలా చూడాలని సూచించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో మరింతగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరించే అంశంపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్ వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలన్నారు. సీఎన్ జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం ఆదేశించారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు: ఆర్టీజీఎస్ నుంచి గ్యాస్ సరఫరా అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలున్నాయి అని సీఎం తెలిపారు. మరికొన్ని మెట్రిక్ టన్నుల గ్యాస్ అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై



అధ్యయనం చేయాలన్నారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇదిలా ఉండగా మరోవైపు ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రతి వినియోగదారుడి నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. హెచ్‌పీసీఎల్ సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని ఆ తర్వాత స్థానాల్లో బీపీసీఎల్, ఐఓసీఎల్ ఉన్నాయని అధికారులు తెలిపారు. ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా సమన్వయం చేసుకుంటూ ఆర్టీజీఎస్ నుంచి సాంకేతిక సాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా కంపెనీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. గ్యాస్ డెలివరి విషయంలో సిలిండర్ల దుర్వినియోగం కాకుండా టెక్నాలజీని ఉపయోగించి పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో సాధారణ పరిస్థితుల్లో ఒకటిన్నర రోజుల్లోనే డెలివరి జరిగేదని కానీ ఇప్పుడు రెండున్నర రోజులు పడుతుందని అధికారులు వెల్లడించారు. గతంతో పోల్చుకుంటే రీఫిల్ బుకింగ్ గడవు పెరిగిందని ఇలాంటి సమయంలో గతంలో మాదిరిగానే డెలివరిని ఒకటిన్నర రోజుల్లోనే అందించగలిగితే ప్రజల్లో గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన ఉండదని సూచించారు. ఎల్పీజీ సరఫరా విషయంలో ప్రజల్లోని ఆందోళనలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్ల వంటి వాటిల్లో కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటళ్ల అసోసియేషన్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఓఎన్జీసీ, గెయిల్, బీజీఎల్ వంటి సంస్థలతో ఇంటింటికీ గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లు ఇచ్చే సంస్థలు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఈ క్రమంలో గ్యాస్ పైప్ లైన్ల విస్తరణకు అవసరమైన చర్యలపై దృష్టి సారించాలని అన్నారు. ఇండక్షన్ స్టవ్ లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రాలకు త్వరలోనే మరింత ఎల్పీజీ కేటాయింపులను కేంద్రం చేయనున్నట్లు అధికారులు సీఎం వెల్లడించారు. వివిధ ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యల పైనా అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

తప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. చిన్న సమస్య ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ఈ పవిత్ర బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన మంత్రి లోకేశ్, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. వివాదం జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉండేదని కూడా మంత్రి ఆరా తీశారు. భోజనంలో ఏమైనా సమస్యలుంటే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను పరిశీలిస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం అధికారులతో మాట్లాడిన మంత్రి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని గట్టిగా హెచ్చరించారు. "మీపై పవిత్ర బాధ్యత ఉంది. విద్యార్థులకు సంబంధించి చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి, వెంటనే పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. భోజనం నాణ్యతపై ప్రతి వారం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తల్లిదండ్రుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని రికార్డులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. ప్రతి



పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల మధ్యాహ్న భోజనంపై నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి గుర్తుచేశారు. సమూల మార్పుల కోసం రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు.

# పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి'

మొదటి పేజి తరువాయి


ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించలేదని స్పష్టం చేసింది. పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని, అఫ్గాన్ పౌరులపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత్ పిలుపునిచ్చింది. ఈ విషాద సమయంలో అఫ్గాన్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు శాంతి, ఆత్మపరిశీలన, కరుణతో గడిపే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడి జరగడం దారుణం. ఒక ఆసుపత్రిని అందులోని రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతమూ, ఏ చట్టమూ, ఏ నైతికతా సమర్థించలేవు. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని జవాబుదారీగా చేయాలి. అఫ్గానిస్థాన్‌లో పౌరులపై పాకిస్థాన్ చేస్తున్న విచక్షణారహిత దాడులను వెంటనే ఆపేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. మృతుల కుటుంబాలకు భారత్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తుంది. ఈ విషాద సమయంలో అఫ్గానిస్థాన్ ప్రజలకు భారత్ సంఫీభావంగా నిలుస్తుంది. అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మా పూర్తి మద్దతును ఇస్తున్నాం." ఐక్యరాజ్య సమితి వేదికపై పాక్‌కు భారత్



కౌంటర్ పవిత్ర రంజాన్ మాసంలో అఫ్గానిస్థాన్ లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను ఐక్యరాజ్య సమితి వేదికపై భారత్ తీవ్రంగా ఖండించింది. అలాగే అఫ్గాన్ జాతీయులను తరలించడంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని పాక్ తీరును ఎండగట్టారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన ఇస్లామోఫోబియాను ఎదుర్కొనే అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం వారి ప్రాంతంలో ఇస్లామోఫోబియాపై కల్పిత కథలను అల్లడంలో ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. ఈ దేశంలో అహ్మదీయులపై జరుగుతున్న క్రూరమైన అణచివేతను, నిస్సహాయులైన అఫ్గాన్‌లను పెద్ద ఎత్తున వెనక్కి పంపడాన్ని, పవిత్ర రంజాన్ మాసంలో వైమానిక దాడుల చేయడాన్ని ఏమని పిలుస్తారో అని ఆశ్చర్యం కలుగుతోంది?. ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తులు మత గుర్తింపును ఒక ఆయుధంగా మార్చడం, ఇంకా దానిని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, దాని వల్ల కలిగే ప్రమాదాలను ఐక్యరాజ్యసమితి గమనించడం చాలా ముఖ్యం" అని ఐక్యరాజ్యసమితిలో శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని అన్నారు. అంతకుముందు అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో సుమారు 400 మంది మృతిచెందగా 250 మందికి పైగా గాయాలైనట్లు అఫ్గాన్ ప్రభుత్వం వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ దాడిలో ఆసుపత్రి భవనం పెద్ద భాగం పూర్తిగా ధ్వంసమైందని అక్కడి అధికారవర్గాలు తెలిపాయి. భవన శిథిలాల్లో పలువురు చిక్కుకుని ఉన్నారని అధికారులు వెల్లడించారు. సుమారు 2వేల పడకలు గల ఈ ఆసుపత్రిలో మాదకద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్నారు. దాడి సమయంలో అక్కడ వందల సంఖ్యలో రోగులు ఉండటం వల్లే ప్రాణనష్టం ఎక్కువగా జరిగిందని అధికారులు తెలిపారు. అయితే, పాకిస్థాన్ మాత్రం అఫ్గాన్ పౌరులపై తాము ఎలాంటి దాడులు చేయలేదని పేర్కొంది. ఆస్పత్రులను తాము లక్ష్యంగా చేసుకోలేదంటూ ఆరోపణలను ఖండించింది. కాబూల్‌తో పాటు తూర్పు అఫ్గానిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపైనే లక్ష్యంగా దాడులు జరిపామని పాకిస్థాన్ సైన్యం పేర్కొంది.

# ఆ నిబంధన సరికాదు'- ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

మొదటి పేజి తరువాయి



సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనే నిబంధన సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు అర్హత ఉంటుందని తెలిపింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది.

పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

దత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదని, ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. నందూరి హంసనందిని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే సామాజిక భద్రత చర్యగా పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు సూచించింది. అయితే, 1961 నాటి మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు (మూడు నెలలు) వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఇంకా ఈ చట్టం ప్రకారం అర్హులైన మహిళలకు 26 వారాలు వేతనంతో కూడిన సెలవుకు హక్కు కల్పిస్తుంది. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలోని అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది. పితృత్వ సెలవుపై ప్రైవేట్ రంగానికి సంబంధించి ఎలాంటి చట్టం లేకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల వేతనంతో కూడిన పితృత్వ సెలవుకు అర్హత ఉంది. ఒకవేళ ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని పొందడానికి సరైన నిబంధనలు లేవు.

### రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

అంతకుముందు రుతుక్రమ సెలవులపైనా సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు రుతుక్రమ సెలవులు తప్పనిసరి చేస్తూ జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని తీసుకురావాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించింది. చట్టబద్ధంగా దీన్ని తప్పనిసరి చేస్తే మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని, ఈ చర్య మహిళల పట్ల లింగ వివక్షకు దారితీసే ప్రమాదం ఉందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. శైలేంద్ర మణి త్రిపాఠీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రుతుక్రమం అనేది మహిళలకు జరుగుతున్న చెడుగా, భయాన్ని సృష్టించేలా, వారిని తక్కువ చేసి చూపేలా ఈ తరహా పిటిషన్లు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేరళలోని పాఠశాలలతో పాటు పలు ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే స్వచ్ఛందంగా మహిళలకు రుతుక్రమ సెలవులు ఇస్తున్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ, సంస్థలు స్వచ్ఛందంగా ఈ సెలవులు ఇస్తే అది అద్భుతమైన విషయమని అన్నారు. కానీ, చట్టప్రకారం దీన్ని తప్పనిసరి చేసిన మరుక్షణం మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, న్యాయవ్యవస్థల్లోనూ వారిని తీసుకోరని, దాంతో వారి కెరీర్ ముగుస్తుందని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళల వృత్తిపరమైన ఎదుగుదలపై ఇలాంటి నిబంధనలు ప్రతికూల ప్రభావం చూపుతాయని సుప్రీంకోర్టు పేర్కొంది.

# ఎలా చెబితే అలాగే యుద్ధ కథనాలను ప్రసారం చేయాలి'

ఇరాన్‌తో యుద్ధం వేళ అమెరికా మీడియా సంస్థలు, జర్నలిస్టులపై ట్రంప్ సర్కారు ఒత్తిడిని పెంచుతోంది. తమ ప్రభుత్వం కోరుకునే కోణంలోనే వార్తా కథనాలను ప్రసారం చేయాలని హెచ్చరిస్తోంది. తాజాగా ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఏబీసీ న్యూస్ విలేకరి మరియం ఖాన్ అడిగిన ప్రశ్నపై ప్రెసిడెంట్ ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భూగ్రహం మీద అత్యంత అవినీతిమయ వార్తా సంస్థ ఏబీసీ న్యూస్ అని ఆయన ఫైర్ అయ్యారు. ప్రముఖ మీడియా సంస్థ సీఎన్ఎన్ దేశభక్తిని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రశ్నించారు. నకిలీ వార్తలకు దూరంగా ఉండకపోతే మీడియా సంస్థలు లైసెన్సులను కోల్పోతాయని ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ఛైర్మన్ బ్రెండన్ కార్ స్పష్టం చేశారు. ఇంతకీ ఈ యుద్ధంపై ఎలాంటి న్యూస్ రిపోర్టింగ్‌ను ట్రంప్ సర్కారు కోరుకుంటోంది ? మీడియా సంస్థల లైసెన్సుల రద్దుపై అమెరికా చట్టాలు ఏం చెబుతున్నాయి ? ఈ కథనంలో తెలుసుకుందాం.

సీఎన్ఎన్ దేశభక్తిని ప్రశ్నించిన రక్షణ మంత్రి

2026 మార్చి 13న అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) మీడియా సమావేశం వేదికగా ప్రముఖ మీడియా సంస్థ సీఎన్ఎన్‌పై రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ చమురు సరఫరాలపై ఇరాన్ దాడులు చేస్తే ఎదుర్కొనేందుకు అమెరికా ముందస్తుగా సన్నద్ధం కాలేదంటూ సీఎన్ఎన్ ప్రసారం చేసిన కథనం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశభక్తి కలిగిన పత్రికలు ఇలాంటి శీర్షికలను ఉపయోగించకూడదని ఆయన హితవు పలికారు. సీఎన్ఎన్ న్యూస్ నెట్‌వర్క్‌ను వీలైనంత త్వరగా డేవిడ్ ఎల్లిసన్ స్వాధీనం చేసుకోవడం మంచిదన్నారు. ఆ తర్వాత సీఎన్ఎన్‌లో ట్రంప్‌కు అనుకూలమైన కవరేజీ పెరుగుతుందని పీట్ హెగ్సెత్ తెలిపారు.

అమెరికా సైనికుల మరణాలపై ప్రశ్న: ట్రంప్ ఆగ్రహం

2026 మార్చి 14న ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయాణిస్తున్న సమయంలో కీలక ఘటన జరిగింది. ఇరాన్ యుద్ధంలో అమెరికా సైనికుల మరణాలు, కొత్త బలగాల మోహరింపుపై ట్రంప్‌ను ఏబీసీ న్యూస్ రిపోర్టర్ మరియం ఖాన్ ప్రశ్న అడిగారు. దీనికి సమాధానం చెప్పడానికి ట్రంప్ నిరాకరించారు. రిపోర్టర్ మరియం ఖాన్‌ను ఉద్దేశించి "నువ్వు చాలా అసహ్యకరమైన వ్యక్తివి. ఈ భూగ్రహం మీద అత్యంత అవినీతిమయ వార్తా సంస్థ ఏబీసీ న్యూస్" అని ఆయన మండిపడ్డారు.

లైసెన్సులు రద్దు చేస్తాం : ఎఫ్‌సీసీ ఛైర్మన్

సౌదీ అరేబియాలోని ఎయిర్‌పోర్టుల్లో ఐదు అమెరికా రీఫ్యూయలింగ్ విమానాలపై దాడి జరిగిందని, అవి ధ్వంసమయ్యాయని వచ్చిన వార్తలను ఖండిస్తూ మార్చి 14న ఉదయం ప్రెసిడెంట్ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్ చేశారు. ప్రముఖ వార్తాపత్రికలు ది న్యూయార్క్ టైమ్స్, ది వాల్ స్ట్రీట్ జర్నల్ ఈ కథనాలను ప్రచురించాయని ట్రంప్ తెలిపారు. ఈ ట్రంప్ పోస్ట్‌ను రీట్వీట్ చేస్తూ, అదేరోజు వెంటనే అమెరికా ఫెడరల్

వార్త నిర్భయం



# భూ కబ్జాదారుల నుండి కాపాడండి.

**జడ్చర్ల మండలం శిఖర్ గానిపల్లి గ్రామంలో మహిళపై దాడి**

**పోలీసులకు ఫిర్యాదు**



జడ్చర్ల మార్చి 17 వార్త నిర్భయం జడ్చర్ల మండలం శిఖర్ గాని పల్లి గ్రామానికి చెందిన మండ్ల వెంకటమ్మ పాత కక్షలు నేపథ్యంలో తమ పొలంలో ఉన్న పైపు లైన్ విరగ్గొట్టి కొట్టారని మండ్ల వేంకటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు, తమపై దాడిచేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మండ్ల వేంకటమ్మ తెలిపారు.తమ భూమి సర్వే నంబర్ 908 రెండు ఎకరాల 9 గుంటలు 909 లో 2 ఎకరాల 14 గుంటలు భూమి వున్నదని ఇట్టి విషయంపై భూ తగదలు చాలా సంవత్సరాల నుంచి కోనసాగుతన్నయని పేర్కొన్నారు. కావాలని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తు న్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు.తమపై ప్రతి సారి దాడులు భౌతికంగా జరుగుతున్నాయని వాపోయింది. ఈ మేరకు జడ్చర్ల పోలీసులు మండ్ల వేంకటమ్మ ను చికిత్స నిమిత్తం జడ్చర్ల. ఆసుపత్రి నుంచి. మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఇప్పటికైనా పోలిసులు తగిన న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సెక్యులరిజం.

**మందుల సామేల్ ఎవ్వరినీ**

**ఉద్దేశించి మాట్లాడలేదు.**

**కాంగ్రెస్ పార్టీ, నేతలు అన్ని మతాల ప్రజలను గౌరవిస్తారు**

నాగర్కర్నూల్ మండలం మార్చి 17( వార్త నిర్భయం )

నాగర్ కర్నూల్ మండలం జిల్లాస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్.ఎంపీ డాక్టర్ మల్లు రవి.కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం సెక్యులరిజం అని అన్ని మతాలను గౌరవిస్తుందని.నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి.స్పష్టం చేశారు. ఇటీవల మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలపై మల్లు రవి. కాంగ్రెస్ పార్టీ తరఫున ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోమవారం నాడు ఢిల్లీలోని తెలంగాణ భవన్లో ఆయన విలేఖరులతో మాట్లాడారు.ఇటీవల మందుల సామేల్ ఒక సమావేశంలో మాట్లాడుతూ. కొన్ని కామెంట్స్ చేయడం జరిగింది. దాని మీద కొంతమంది మిత్రులు మతపరమైనటువంటి సమస్యగా మాట్లాడుతున్నారు.కానీ మందుల సామేల్ ఈ అంశం మీద ప్రెస్మీట్ పెట్టి తనకు అటువంటి ఉద్దేశం లేదని,మతపరమైన ఉద్దేశంతో మాట్లాడలేదని చెప్పారు. ఈ సందర్భంగా నేను మరొక్కసారి చెబుతున్నాను. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలే సెక్యులరిజం. అన్ని మతాలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. హిందూ మతం, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు. ఇలా ఎవరు వారికి నచ్చిన మతాన్ని స్వీకరించడానికి రాజ్యాంగం అనుమతి ఇచ్చింది. అదే రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి సంపూర్ణంగా గౌరవిస్తోంది.ఈ హిందూ మతం అనేది భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉంది. వేల సంవత్సరాలుగా ప్రజలే దీన్ని అనుసరిస్తూ. ఆరాధిస్తున్నారు. అంతేకాని ఎవరో కొందరు వచ్చి ఆపితే ఆగేది కాదు. వారు చెప్పినట్టు నడిచేది కాదు. మన దేశంలో భగవద్గీత, భాగవతం, ఇతర వేదాలు అన్ని కూడా భారత హిందూమత మూల సిద్ధాంతాలు. వీటిని ఎవరూ వ్యతిరేకించడం లేదు. వ్యతిరేకించాలని కాంగ్రెస్ పార్టీ భావించడం లేదు. కొందరు హిందూ మతానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం అని ప్రచారం చేస్తున్నారు. ఇది తప్పు. దేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. ఆ సమయంలో ఎక్కువ మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. హిందూ మతాన్ని ఆచరించడం, ఆరాధించడం వేరు. రాజకీయం వేరు. ఆ విషయాన్ని రాజ్యాంగమే చెప్పింది. మందుల సామేల్ ఆ సందర్భంలో మాట్లాడిన మాటలు ఎవరినీ ఉద్దేశించినవి కాదు.ఏ కులం గురించి మాట్లాడలేదు. కాంగ్రెస్ పార్టీకి ఎవ్వరినీ తక్కువ చేసే ఉద్దేశం



లేదు.రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తిని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుంది. దీంట్లో రెండో ఆలోచనే లేదు. అందుకే ఈ విషయాన్ని పెద్దది చేసి. ప్రజల్లో మతపరమైన విబేధాలు సృష్టించవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము. మందుల సామేల్ ఎవ్వరినీ ఉద్దేశించి మాట్లాడలేదని ఆయనే స్వయంగా చెప్పారు. ఆయన కూడా వివరణ ఇచ్చారు. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీ తరఫున నేను వివరణ ఇస్తున్నాను. ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడిన తప్పే. కాంగ్రెస్ పార్టీ ప్రజలందరినీ. అన్ని మతాలను గౌరవిస్తుందని మరోసారి స్పష్టం చేస్తున్నాము.

# కేసీఆర్ రాజకీయ ఉద్దండ పిండమే కానీ...

**గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**

హైదరాబాద్ మార్చి 17 (వార్త నిర్భయం)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆత్మార్పణకు సిద్ధపడిన ఉద్యమ నాయకుడు,తెలుగు సాహిత్యంలో మాస్టర్ డిగ్రీ చేసిన పట్టభద్రుడు,గాంధేయవాది,రాజకీయ ఉద్దండుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్). 1954 ఫిబ్రవరి 17న మెదక్ జిల్లా చింతమడక గ్రామంలో జన్మించిన ఈ నాయకుడు, యూత్ కాంగ్రెస్తో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, తెలుగుదేశం పార్టీలో డెప్యూటీ స్పీకర్గా ఎదిగి,2001లో తన సీటు,పదవి వదిలేసి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్ ఇప్పుడు బీఆర్ఎస్) పార్టీని స్థాపించాడు.ఆయనకు ఒకే లక్ష్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు.అందుకే ఉద్యమంలో ఉపవాసాలు ,ఆందోళనలు, గాంధీ సూత్రాలు కేసీఆర్కు స్ఫూర్తి.ప్రొఫెసర్ జయశంకర్తో కలిసి తెలంగాణ ఉద్యమానికి జీవం పోసి,రాష్ట్రం వస్తే దళితుడిని తొలి ముఖ్యమంత్రినిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి,2014లో రాష్ట్రం ఏర్పడ్డాక ఆయనే మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.దళిత ముఖ్యమంత్రి అంశంపై మొదట్లో అనేక విమర్శలు ఎదుర్కొన్నారు.ముఖ్యమంత్రిగా అనేక సందర్భాల్లో అవును ముఖ్యమంత్రిగా దళితుడిని సీఎం చేస్తానన్నది నిజమే,కానీ,రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా నేను సీఎం అయ్యాయని చెప్పారు.ఆ విధంగా చెప్పడం అంత ఆశామాషి కాదు.ఆ మాటలు ఒక రాజకీయ నాయకుడిగా కేసీఆర్ కు ఉన్న గట్స్ ఏమిటో చెప్పకనే చెప్పాయి.2018లో ముందస్తుగా ఎన్నకలకు వెళ్లి,మళ్లీ అధికారం కైవసం చేసుకున్నారు.అందుకే అయనను రాజకీయ ఉద్దండుడని అనడం సబబే. కానీ,ఆ ఉద్దండత్వం పాలనా దక్షతలో ఎంతవరకు నిలిచింది? అనేది పరిశీలిస్తే...కేసీఆర్ పాలనలో 24 గంటల విద్యుత్ సరఫరా,హరిత హారం, ఇండస్ట్రీలు,కాళేశ్వరం లాంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు,దళిత బంధు,బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలు తెలంగాణను 'మోడల్ స్టేట్'గా చేశాయని కాదనలేము. రైతులకు నీళ్లు,యువతకు ఉపాధి,మహిళలకు భద్రత ఇవి కేసీఆర్ బ్రాండ్ గా ఉండేవి. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని పాలనలోకి మార్చిన ఆయన దక్షతను ప్రజలు మొదట్లో కొనియాడారు.కానీ,ఆ దక్షత వెనుక కుటుంబ రాజ్యం,అవినీతి ఆరోపణలు,అందుబాటులో లేని నాయకత్వం



వంటి అంశాలు క్రమంగా ప్రజల మనసుల్లో చోటుచేసుకున్నాయి. ఎదుర్కొన్న సవాళ్లు ఎన్నో కలేశ్వరం ప్రాజెక్టు వివాదాలు, భూముల స్వాధీనం ఆరోపణలు, ఉద్యోగాల భర్తీలో ఆలస్యం, యువతకు ఉపాధి కల్పనలో వైఫల్యం ఇవన్నీ కేసీఆర్ పాలనను ప్రశ్నించాయి.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 88 సీట్ల నుంచి 39కి పడిపోయింది. కాంగ్రెస్ 65 సీట్లతో అధికారం చేపట్టింది.ఎందుకు? యాంటీ ఇన్కంబెన్సీ,వోటర్ ఫ్యాటిగ్, కుటుంబ రాజ్యం (కేసీఆర్, కేటీఆర్,కవిత),స్కీముల అమలులో అవినీతి,ఎమ్మెల్యేల భూములు కొనుగోలు ఆరోపణలు ప్రజల వ్యతిరేకతకు కారణమయ్యాయి.కేటీఆర్ సలహా మీద కూడా 90 శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చి,తన ఓటమికి తానే దారి తీశారు కేసీఆర్.ప్రజల్లో వ్యతిరేకత అంత తీవ్రంగా ఉందంటే,ఉద్యమ నాయకుడు పాలకుడిగా మారిన తర్వాత ఎంత దూరమైపోయాడో అర్థమవుతుంది.అధికారం కోల్పోయాక కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఎంతవరకు విఫల మయ్యారు? 2023 తర్వాత మొదట్లో పూర్తి నిశ్శబ్దం. రేవంత్ రెడ్డిని సమానంగా చూడకపోవడం,ప్రత్యక్ష ఎదురు దాడులు లేకపోవడం ఇది ప్రతిపక్ష నాయకత్వానికి తగినదా? 2024 లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు.కొంతమంది ఎమ్మెల్యేలు,ఎంపీలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.పార్టీ ఉనికి సంక్షోభంలో పడింది. కేసీఆర్ తాను ప్రోత్సహించిన 'డిఫెక్షన్' సంస్కృతి ఇప్పుడు తన పార్టీని కబళించింది.సొంత పార్టీలో అసమ్మతి ఇంకా దారుణంగా పెరిగింది.2025లో కేసీఆర్ కూతురు కవితను కాళేశ్వరం అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేయడం,కుటుంబ గొడవలు బయటపడడం బీఆర్ఎస్ను 'రడ్డర్లెస్ బోట్'గా మార్చాయి. కేటీఆర్,హరీష్ రావు,కవిత మధ్య నాయకత్వ పోరు,అంతర్గత బిక్కరింగ్స్ సమస్యల మధ్య కేసీఆర్ 'హెల్ప్ లెస్' అయిపోయారని విమర్శలు వెల్లువెత్తాయి. ఒకప్పుడు ఒక్క పార్టీ ఆధిపత్యం కోసం డిఫెక్షన్లను ప్రోత్స హించిన కేసీఆర్ ఇప్పుడు అదే సంస్కృతి తన కుటుంబాన్ని,పార్టీని వేధిస్తోంది.

**అయినా భవిష్యత్ పరిణామాలు ఆశావాదం కలిగిస్తున్నాయా?**

2026లో కేసీఆర్ 'పాలమూరు– రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్' వంటి సమస్యలపై కాంగ్రెస్ను టార్గెట్ చేస్తూ 'నీళ్ల 2.0' ఉద్యమం ప్రారంభించారు.ప్రైవేట్ మెంబర్ బిల్లు ద్వారా కాంగ్రెస్ హామీలను ప్రశ్నిస్తున్నారు.కానీ,అవి కేవలం పరోక్ష పోరాటంగా మిగిలాయి. ప్రత్యక్ష ఉద్యమ ఉరవడి కనిపించడం లేదు.'మంచి రోజులు తిరిగి వస్తాయి' అంటూ సర్పంచులకు సందేశం ఇస్తున్నారు.కానీ,ఆ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ ల్లోనూ ఆ ఉత్సాహం కనిపించడం లేదు. 2028 ఎన్నికల్లో విజయం సాధించి బీఆర్ఎస్ తిరిగి అధికారం చేపట్టాలని కేటీఆర్ కూడా ఉత్సాహం చూపుతున్నారు.కానీ,ప్రజలు గతాన్ని మరచిపోతారా? కుటుంబ రాజ్యం,అవినీతి ఆరోపణలు ,ఉద్యమ స్ఫూర్తికి చరమగీతం,పాలనలో చేసిన తప్పులు, అప్పులు మరచిపోతారా? తిరిగి గెలుపును అంత సులువుగా తేస్తాయా? కేసీఆర్ రాజకీయ ఉద్దండుడే, తెలంగాణను సృష్టించిన మహానుభావుడే కానీ,ఉద్యమ నేతకు అధికార దాహం అలింగనం చేసుకొని, కుటుంబాధిక్యత హద్దులు దాటి,పాలన గాడి తప్పడంతో ప్రజల మనసుల్లో నుంచి పార్టీ, కేసీఆర్ దూరమవడంతో కొమ్ములు తిరిగిన రాజకీయ ఆ ఉద్దండత్వం కూడా మట్టి కొట్టుకుపోయింది .ప్రతిపక్ష నేతగా,పార్టీ అధ్యక్షుడిగా తన తప్పులు సరిద్దుకుని,నిజమైన ఉద్యమ స్ఫూర్తితో ముందుకొస్తే మాత్రమే భవిష్యత్ పరిణామాలు అనుకూలంగా ఉంటాయి.

లేకపోతే.. .నాటి 'ఉద్దండ పిండం'నేడు కేవలం చరిత్రగా మిగిలి పోతుంది. తెలంగాణ ప్రజలకు ఇప్పుడు ఫలితాలు కావాలి,ఒకప్పటి మాటలు కాదు.

# ఉప్పల్ భగాయత్లో ఎం సి ఆఫీస్ నిర్మాణం

**స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీలు.**

**సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన నేతలు**

ఉప్పల్ మార్చి 17 (వార్తా నిర్ణయం) ఉప్పల్ లోనే మూసీ ఒడ్డున(ఉప్పల్ బాగాయత్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మధుయాష్కీ గౌడ్ (ఎల్బీనగర్), తోటకూర వజ్రేష్ యాదవ్ గారు(మేడ్చల్), మందుముల పరమేశ్వర్రెడ్డి(ఉప్పల్) పేర్కొన్నారు.ఉప్పల్ భగాయత్లో 10 ఎకరాలలో రూ.98 కోట్లతో ఆధునిక హంగులతో చరిత్రలో నిలిచిపోయేలా ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు.అందరికీ అందుబాటులో ఉండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు అంగీకరించినసీఎం రేవంత్రెడ్డి గారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,మందుముల పర, మేశ్వర్రెడ్డి గారు మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ,మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి ,ధన్పాల్ ,పవని రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భగాయత్ లోని ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయబోయే స్థలాన్ని పరిశీలించారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఉప్పల్ భగాయత్ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని ఈ సందర్భంగా వారు



తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువైనదన్నారు.అన్ని నియోజకవర్గాల వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దీంతోనే మూసీ ఒడ్డున ఉప్పల్ భగాయత్లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు.

## బోధన్ నియోజకవర్గం లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు మరియు కిరాణా ఆర్డర్ మిస్ షాప్ ల వెనుక సిట్టింగ్ రూముల దందా

బోధన్ మార్చ్ 17 వార్త నిర్భయం : నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ఊరుకో హనుమాన్ మందిర్ ఉన్నట్టు ఊరుకు నాలుగైదు బెల్ట్ షాపులు నడుపుతున్న పట్టించుకోని బోధన్ ఎక్స్చేంజ్ శాఖ ఒక దినపత్రిక రిపోర్టర్ గత 20 రోజులుగా ఫోన్ చేస్తున్న ఆ బెల్ట్ షాప్ లపై గాని కిరాణా షాపు మరియు ఆర్డర్ మిస్ పెట్టుకొని నడుపుతున్న సిట్టింగ్ రూములో పై గాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్న నియోజకవర్గంలోని ప్రజలు ఇప్పటికైనా వాటిపై స్పందించి నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని భావిస్తున్న బోధన్ నియోజకవర్గం ప్రజలు

## 79 వ రోజు లు జరుగుతున్న నిరసన వ్యతిరేక పోరాటం ధర్నా







ఏదుల మండలం మార్చి 17 (వార్త నిర్భయం )

ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న రైతుల యొక్క ధర్నా గొల్లపల్లి చీర్క పల్లి రిజర్వాయర్ వ్యతిరేక పోరాట యోధులారా నమస్కారం నాకు సచివాలయం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం అక్కడ రిజర్వాయర్ కట్టేది లేదని ఖచ్చితంగా తెలిసింది ఎమ్మెల్యే తుడిమేఘా రెడ్డి కూడా తన పార్టీ కార్యకర్తలతో ప్రైవేటు గా ఈ విషయం చెప్పినాడట కట్టని ప్రాజెక్ట్ కు వాళ్ళు ఎన్ని దినాలు అల్లరి చేస్తారో ఓపికగా చూద్దాం అన్నట్లు తెలిసింది ఈ ఇద్దరి నాయకుల చదరంగం ఆటలో ప్రజలు నలిగి పోవాలని దాని తో వాళ్ళు కాలం వేళ్ళ దీయ చూస్తున్నారు పుట్టని పిల్లకు సీమంతం ఎందుకు కట్టని ప్రాజెక్ట్ కు ఉద్యమాలు ఎందుకు మీకు వొక్క విషయం చెప్పి ముగిస్తాను అసలు కల్వకుర్తి ప్రాజెక్ట్ నుండి వనపర్తి ప్రాంతానికి నీళ్ళు తీసుకుని పోవడమే ఒక మోసం నలభై ఐదు రిజర్వాయర్లు కట్టక పోవడం మరో మోసం ఎంత గింజుకున్నా ఎదుల నుండి వొక్క చుక్క నీరు తీసు కోవడానికి కృష్ణా బోర్డు నుండి అటవీ శాఖ నుండి అనుమతులు రావు అప్పటిలో ప్రభుత్వం నడవడమే కష్టంగా ఉంది ఉచిత పథకాలు ఉండవు ప్రభుత్వం నడవడమే కష్టంగా ఉంది యుద్ధ మేగాలు కమ్ముకుంటున్నాయి లాక్ డౌన్ పెట్టినా ఆశ్చర్యం లేదు రాజకీయాల కోసం నాయకులు ఆడే విష క్రీడలో పావులు కాకుండా ప్రశాంతంగా ఆలోచించండి ఇది మీరు అందరూ కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం పండగ పూట పిల్లా పాపలతో సంతోషంగాగడపండి ఎందుకుఏడుస్తున్నావురా అని అడిగితే ఎల్లుండి నా పెళ్ళాం కొడతఅన్న డాటా వెనకటికి ఒకడు చెప్పవలసింది మీ అందరి శ్రేయోభిషిగా చెప్పిన ఆతర్వాత మీ ఇష్టం నూతన సంవత్సరం శుభా కాంక్షలు మీ గడ్డంపల్లి భూపాల్ రెడ్డి

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక.



వనపర్తి బ్యూరో మార్చి 17 (వార్త నిర్ణయం) వనపర్తి జిల్లా గోపాల్పేట ఉమ్మడి మండల విలేఖరి, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ ..డిగ్రీ క్లాస్మేట్ అయిన జయచంద్రుడి మాతృమూర్తి మృతి చెందిన సమయంలో అందుబాటులో లేనందు మంగళవారం ప్రత్యేకంగా సహచరులతో కలిసి జయచంద్రుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి.ఆమె లేని లోటును తీర్చలేమని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఆప్త మిత్రులు క్లాస్ మెంట్ అయిన జయ చంద్రుడు వారి అన్న టీచర్ అయిన వెంకటేష్ వారి తమ్ముడు శ్రీధర్ లతో చిన్నప్పటినుండి కలిసిమెలిసి పెరిగామని ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన వారిని ఓదార్చడం జరిగిందని డా.సతీష్ యాదవ్ తెలిపారు.ఆయన వెంట పోలికపాడు సర్పంచ్ బంగారయ్య, బీ.ఎస్.పి ఎమ్మెల్యే అభ్యర్థి మైబుస్, గోపాల్పేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకి రమేష్, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు రాజనగరం రవి, ప్రసాద్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్న కాంగ్రెస్


## డా,, విశారదన్ అరెస్ట్ ను ఖండిస్తున్నాం



స్వతంత్ర అభ్యర్థి దయానంద్ ముదిరాజ్.

వనపర్తి బ్యూరో మార్చి 17 వార్త నిర్భయం వనపర్తి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అక్రమఅరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తుందని ఖమ్మం భూ బాధితుల పక్షాన పోరాటం చేస్తున్న డా,, విశారదన్ మహారాజ్ అరెస్టు కలచి వేసింది అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యపై వెలుగులోకి తెస్తూ మాట్లాడే నాయకులను అరెస్టు లతో భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చెయ్యడం ప్రజాస్వామ్యం కాపడటం లో వైఫల్యం కండ్లకు కనబడుతుంది.ప్రభుత్వానికి వారి బాధ్యతను గుర్తు చేస్తూ మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తున్న నాయకులు.వారితో భాధ్యత తో నడుచుకుంటూ సమన్వయం తో ముందుకు సాగాలని ప్రజా పాలన అంటే కనీసం ప్రజల సమస్య లను స్వీకరించేలా ఉండాలని కోరారు.గతం లో మనుషుల కోసం రోడ్లు, ఇండ్లు వచ్చేవి ఇప్పుడు అభివృద్ది మాటున ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలి.నేడు సేఫ్టీ పేరుతో ప్రజల జేబులకు చిల్లు వేస్తున్నారు.క్రమంగా పెరుగుతున్న ట్రాఫిక్ చలన్లు, మద్యం షాపుల ముందు భారీ వాహనాలు రోడ్ల పై ప్రజలకు ఇబ్బందులు పట్టించుకునే వారు లేరు. వనపర్తి పట్టణం లో పని చెయ్యని ట్రాఫిక్ సిగ్నల్ పలుమార్లు మాధ్యమాలలో వస్తున్నా చర్యలు శూన్యం. బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ తో కాన్షీరాశీ స్ఫూర్తి తో ఆశయాలతో విశారదన్ మహారాజ్ ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు.

## రంజాన్ తోఫా గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ .





రేవల్లి మండలం మార్చి 17 (వార్త నిర్భయం)

మంగళవారం రంజాన్ తోఫా(గిఫ్ట్ ప్యాకెట్) రేవల్లి గ్రామం మరియు మండలం లో మైనార్టీ ప్రజలకు పంపిణీ చేశారు కార్యక్రమం లో రేవల్లి గ్రామ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్లిం ప్రజలు మరియు మండల గిర్ధవర్ రేవల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తం 30 గిఫ్ట్ ప్యాకెట్ లు రేవల్లి 09, నాగపూర్ 07, తల్పునూర్ 08, బండారవిపాకుల 02, శానాయి పల్లి 01, గౌరీదేవిపల్లి 01, కేశంపేట 02. గ్రామాలకు అందజేశారు

# ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**

**- గడ్డపోతారం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**





సంగారెడ్డి జిల్లా బ్యూరో మార్చ్ 17 వార్త నిర్భయం

పటాన్చెరు నియోజకవర్గం లోని ఎల్లమ్మ కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి వార్డులో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రజాప్రతినిధులు, నాయకులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజ కవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గద్దె నరసింహ, నవీన్, సురేష్, కుమార్ యాదవ్, హుస్సేన్, తుపాకుల రాజు, ఆకుల సత్య నారాయణ, సదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శివా నగర్ లోజిన్నారం మున్సిపల్ పరిధిలోని శివానగర్ వార్డులో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కుంచల ప్రభాకర్ వ్యవసాయ భూమి వద్ద ఉన్న ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కృష గౌడ్, హుస్సేన్, తుపాకుల రాజు పాల్గొన్నారు.

# మహిళలు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుని తమ సత్తాను చాటాలి: నాయిని నీలిమ రెడ్డి





వరంగల్ ప్రతినిధి మార్చి 17 (వార్త నిర్భయం)

మహిళలు అన్ని రంగాల్లో లభిస్తున్న అవకాశాలను వినియోగించుకుని తమ ప్రతిభను చాటాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి అన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని టీటీడీ కల్యాణ మండపంలో విస్డం చారిటబుల్ ట్రస్ట్ మరియు బగలా మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన డైనమిక్ లేడీ అవార్డ్స్ 2026 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయిని నీలిమ రెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి ప్రతి రంగంలో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ కొంత సమయం తమకోసం కేటాయించుకోవాలని సూచించారు. మహిళలు బలంగా ఉంటే కుటుంబం కూడా బలంగా ఉంటుందని పేర్కొన్నారు.తదుపరి వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న మహిళలకు అవార్డులు, బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విస్డం చారిటబుల్ ట్రస్ట్ మరియు బగలా మీడియా ప్రతినిధులను నాయినినీలిమ రెడ్డి అభినందించారు.అంతకుముందు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాయిని నీలిమ రెడ్డి ని నిర్వాహకులు ఘనంగా స్వాగతించి శాలువాతో సత్కరించారు.

# గ్రామంలో సామాజిక న్యాయం కల్పించని పక్షంలో రిలే నిరాహార దీక్షలు



సూర్యాపేట బ్యూరో మార్చి 17 వార్త నిర్భయం

చిలుకూరు ఎమ్మార్వో కి గ్రామ పర్యటనలో విన్నవించుకున్న దళిత ,వెనుకబడిన వర్గాలు చిలుకూరు మండలం, ఆచార్యుల గూడెం గ్రామంలో చాకలి,మంగలి,యాదవ్స్ ,కు మ్మరి ,మాదిగ,గౌడ,విశ్వబ్రాహ్మణ కులాలపై రెడ్డి వైశ్య కులాల సామాజిక వివక్ష పై గ్రామంలో పర్యటించిన చిలుకూరు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్గ్రామంలో కుల వివక్షను రూపుమాపాలని కోరుతూ ఎమ్మార్వో కి అందజేసిన వినతి పత్రం కి స్పందించి ఆచార్యుల గూడెం గ్రామానికి విచ్చేసిన ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ధ్రువ కుమార్గ్రామానికి చెందిన శ్రీ కోదండ రామాలయ అభివృద్ధి కమిటీ గత కొద్ది రోజుల కింద కొన్ని అగ్ర ఆధిపత్య కులాలతో కమిటీ వేయడం జరిగింది.ఈ కమిటీలో సామాజిక వివక్ష జరిగిందని అన్ని కులాలను సమానంగా చూడాలని అవకాశం ఇవ్వాలని ఇరు వర్గాల వాదనలు అభిప్రాయాలు వింటున్న సమయంలో కొద్దిగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడ్డ నేపథ్యంలో ఈ విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేయడం జరిగింది ఈ కమిటీలో కులాల ప్రతిపాదికన ఆధిపత్య కులాలు అగ్రకులాలు మాత్రమే అధ్యక్షులుగా, ధర్మకర్తల మండలి సభ్యులుగా ఉంటున్నారు, ఈ కమిటీలో అసలు గ్రామాన్ని నిర్మించి గ్రామ స్థలదాతలుగా, ఆలయ స్థల దాతలుగా, గ్రామ ప్రధాన రోడ్ల దాతలుగా ఉన్న కుమ్మరి, చాకలి,మాదిగ, విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, గౌడ,యదువంశ యాదవ కులాలకు చెందిన వారిని సభ్యులుగా నియమించుటకు నిరాకరించి, మీరు సమాజంలో పనిబాటు వారు, మాకు సేవ చేయడానికి ఉన్నవారు అని చెప్పి అవమానకరంగా, వెలివేసిన వారిగా చూస్తున్నారని, గ్రామంలో సామాజిక న్యాయం సమానత్వం కల్పించి జిల్లా కలెక్టర్ తో గ్రామంలో పర్యటించి దేవాలయ కమిటీలో అన్ని కులాల వారికి ప్రాతినిధ్యం కల్పించి, దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని, ఆలయం కింద ఉన్న ఐదు ఎకరాల భూమిని కూడా దేవాదాశాఖ పరిధిలోకి తీసుకురావాలని గ్రామస్తులు ఎమ్మార్వో కి సామాజిక సమానత్వం లభించని పక్షంలో రిలే నిరాహార దీక్షను ఎంచుకొని మా నిరసన తెలియజేస్తామని ఆలయ సభ్యత్వ సాధన సమితి తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో , చిలుకూరు మండల ఆర్ ఐ సీతయ్య, పంచాయతీ కార్యదర్శి రామారావు, గ్రామ పాలకవర్గం,బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ కోదాడ నియోజకవర్గ కన్వీనర్ మేరిగ సైదాబాబు,రజక సంఘం నాయకులు పారెల్లి మహేష్ గ్రామస్తులు బొడ్డుపల్లి సైదులు, సురేష్ రావులపెంట భాను, గట్టు వీరయ్య, బొడ్డుపల్లి పుల్లయ్య రావులపెంట వెంకటనారాయణ, చిన్నరామయ్య బొడ్డుపల్లి సురేష్,గండు వెంకన్న, మారోజు సైదాచారి, బొడ్డుపల్లి వంశీ, దాసరి వెంకన్న, అన్నదేవర శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# 24 స్పీడ్ పోస్ట్' సేవలు ప్రారంభం.

**24 గంటలు, 48 గంటల్లో కచ్చితంగా డెలివరీ చేసేలా.**

**మూడు కొత్త పోస్టల్ సేవలు ప్రారంభించిన తపాలా శాఖ**

**హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల్లో అందుబాటులోకి కొత్త సేవలు.**

**తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ వీణా కుమారి డెర్మల్.**

హైదరాబాద్ మార్చి 15 (వార్త నిర్భయం)

హైదరాబాద్ భారత ప్రభుత్వం హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల్లో మూడు కొత్త పోస్టల్ సేవలను తపాలా శాఖ మంగళవారం ప్రారంభించింది. 24 గంటలు, 48 గంటల్లో కచ్చితంగా డెలివరీ అందించేలా రూపొందించిన 24 స్పీడ్ పోస్ట్, 24 స్పీడ్ పోస్ట్ పార్సిల్, 48 స్పీడ్ పోస్ట్ సేవలను ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. హైదరాబాద్లోని కింగ్ కోఠిలో గల భారతీయ విద్యాభవన్స్ కళాశాల ఆడిటోరియంలో సైతం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ వీణా కుమారి డెర్మల్ మాట్లాడుతూ.. ఈ కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోస్టల్ సేవల చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. రిటైల్, బిజినెస్ వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చడానికి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్ట్ కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కొత్త సేవలు ఇప్పుడు హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్కతా, బెంగళూరు నగరాల్లో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. హైదరాబాద్లో 38 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాలు '24 స్పీడ్ పోస్ట్', '24 స్పీడ్ పోస్ట్ పార్శిల్' సేవలను నిర్వహిస్తాయని, అలాగే '48 స్పీడ్ పోస్ట్' సేవలను 176 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ సేవల కింద వచ్చే అన్ని కన్సైన్మెంట్లను ప్రాధాన్యతగా పరిగణిస్తామని తెలిపారు. '24 స్పీడ్ పోస్ట్' సేవలు ప్రత్యేకంగా డాక్యుమెంట్ల డెలివరీ కోసం రూపొందించారు. బుక్ చేసిన మరుసటి రోజు కల్లా డాక్యుమెంట్ల డెలివరీ పూర్తవుతుంది. '24 స్పీడ్ పోస్ట్ పార్శిల్' సర్వీసు 5 కేజీల వరకు ఉండే పార్శిళ్ల కోసం అందుబాటులోకి తెచ్చారు. ఇవి కూడా మరుసటి రోజు కల్లా డెలివరీ అవుతాయి. '48 స్పీడ్ పోస్ట్' సర్వీసు ద్వారా 48 గంటలలోపు డాక్యుమెంట్ల డెలివరీ జరుగుతుంది. డెలివరీలో ఆలస్యమైతే కొన్ని షరతులకు లోబడి నగదు వాపసు సౌకర్యాన్ని సైతం తపాలా శాఖ అందిస్తుంది.

ప్రత్యేక ప్యాకేజింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్లతో కూడిన ఎండ్–టు–ఎండ్ ట్రాకింగ్, వ్యాపార వినియోగదారుల కోసం 'ముందు బుక్ చేసి తర్వాత చెల్లించే' సౌకర్యం, ఉచిత పికప్ సేవలు, ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఏపీఐ ఇంటిగ్రేషన్ వంటివి అదనపు ఫీచర్లు కూడా ఈ మూడు సేవల్లో ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.ఎస్. సుమితా అయోధ్య, హెడ్క్వార్టర్స్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీమతి ఎన్.ఆర్. విశాలాక్షి, తెలంగాణ సర్కిల్ పోస్టల్ అకౌంట్స్ డైరెక్టర్ శ్రీ సంపర్, హెడ్క్వార్టర్స్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీమతి రిప్పన్ దుల్లెట్, హెచ్.ఆర్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ శ్రీ వై. నరేష్ పాల్గొన్నారు.

## సూర్యాపేట లో మొదటిసారిగా క్యాన్సర్ కి శస్త్రచికిత్స



సూర్యాపేట బ్యూరో మార్చి 17 వార్త నిర్భయం

వాళ్ళలా గ్రామానికి చెందిన మహిళ గత కొంత కాలంగా కడుపునొప్పి తో బాధ పడుతోంది. సూర్యాపేట లో మన అమ్మ హాస్పిటల్ లో సంప్రదించగా, ఐతీ నాగార్జున జనరల్ మరియు లాప్రోస్కోపిక్ ంబతీస్త్రవశీఅ ంఝుఅ చేసి అపెండిక్స్ దగ్గర క్యాన్సర్ కణితి తయారయ్యిందని గుర్తించారు. ఐతీ దాములూరి రాము (క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు)ఆధ్వర్యంలో 5 గంటలు శస్త్రచికిత్స నిర్వహించి కణితి ని మరియు అది వ్యాపించిన పేగు అంచులని తొలగించి మళ్లీ అశ్రీఅశీఎఝుఝశ్రీ ఖఋుర్శీఏశీంఅం సర్జరీ చేసి విజయవంతంగా క్యాన్సర్ కణితిని మొత్తం తొలగించారు. ఐతీ ఋుస్త్రుతీయబఋు, ఐతీ నాగ డాలియా వెన్న, ఐతీ ఇందిరా , ఐతీ సుధీర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామలో కలెక్టర్పై ఎస్సీ, ఎస్టీ కేసు డిమాండ్..

## ఉపాధి కోల్పోతామంటూ దళిత మహిళల ఆవేదన



జనగామ మార్చి 17 (వార్తా నిర్భయం)

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలంటూ ఇద్దరు దళిత మహిళలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్తో పాటు ఆర్డీవో వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర రెవెన్యూ అధికారులపై కూడా సీఐ సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఆరు నెలల క్రితం మాజీ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా చెరో రూ.3 లక్షల రుణం ఇప్పించి, ఒక మహిళకు టీ స్టాల్, మరొక మహిళకు విజయ డైరీ ప్రొడక్ట్స్ విక్రయించే డబ్బాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించారు. అప్పటి నుంచి మహిళలు క్రమం తప్పకుండా లోన్లు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారు.అయితే ప్రస్తుత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గత వారం రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న డబ్బాలను తొలగించాలని ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం జేసీబీలు, డోజర్లతో డబ్బాలు తొలగించే ప్రయత్నం చేయగా, బాధిత మహిళలు అడ్డుకుని నిరసన తెలిపారు.ఎంత మొర పెట్టుకున్నా వేధింపులు ఆగకపోవడంతో కలెక్టర్పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించి పిల్ కూడా దాఖలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి ఉపాధి కల్పించిన కొన్ని నెలలకే తమను వీధిలో పడేస్తుందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బాల ద్వారా లాభం వచ్చినా రాకపోయినా కష్టపడి నెల నెలా లోన్ చెల్లిస్తున్నామని, ఇప్పుడు వాటిని తొలగిస్తే మిగిలిన లోన్ ఎలా చెల్లించాలంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఐదేళ్ల చిన్నారికి అరుదైన స్వైన్ ఫ్లూ వ్యాధి.

**వైద్యానికి 30 లక్షల ఖర్చు**

**దాతల చేయూత కోసం ఎదురు చూపు.**



వనపర్తి మర్చి 17 (వార్త నిర్భయం) సరదాగా ఆడుతూ పాడుతూ..గడపాల్సిన ఆ చిన్నారి అరుదైన స్వైన్ ఫ్లూ బారినపడ్డాడు. వైద్యానికి రూ.30 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తేల్చి చెప్పారు. దాంతో ఖరీదైన వైద్యం చేయించే స్తోమత లేక అతడి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. దాతల చేయూత కోసం ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. వనపర్తి జిల్లా పానగల్ మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన పసుపుల మద్దిలేటి కుమారుడు రిషికేష్ 5 సంవత్సరాలు 10 రోజుల క్రితం అనారోగ్యానికి గురైన ఆ బాలుడుని కుటుంబ సభ్యులు తొలుత వనపర్తి లోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ సరైన వైద్యం అందడం లేదని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అక్కడ మెరుగైన చికిత్స అవసరమని సూచించడంతో, వెంటనే అతడిని హైదరాబాద్ లో రెయిన్బో ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చికిత్సకు రూ. 30 లక్షల వరకు ఖర్చవుతుందని, ఎల్ ఓ సి, ఆరోగ్యశ్రీ వర్తించదని తేల్చిచెప్పారు. దాంతో కుటుంబ సభ్యులు అప్పులు చేసి తెచ్చిన 5 లక్షలుతో ప్రస్తుతం వైద్యం చేయిస్తున్నారు. ఇంకా వైద్యానికి కావాల్సిన రూ. 30 లక్షల కోసం రిషికేష్ కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారు. దాతల చేయూత కోసం ఎదురు చూస్తున్నారు. తమ బిడ్డ ప్రాణాలను నిలబెట్టాలని వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం చేయదలచిన దాతలు 9398668985, 9392654657 నెంబర్లో సంప్రదించాలని కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారానికి మార్గం.

**28వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి.**



వనపర్తి బ్యూరో మార్చి 17 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగల్ రావు కాలనీలో దోమల నివారణకు మున్సిపల్ సిబ్బందితో 28వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి కాలనీ మొత్తం మస్కిటో ఫాగింగ్ చేయించడం జరిగింది అదేవిధంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారానికి మార్గమని మన పరిసరాలు అనవసరమైన చెత్తాచెదారంతో నిండిపోకుండా చూసుకోవాలని పరిసరాలు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని దాని వల్ల దోమలు దరిచేరకుండా ఎలాంటి అనారోగ్య బారిన పడకుండా ఉంటామని తెలియజేస్తూ వెంగళరావు కాలనీ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోట్ల శిరీష రవి ఈ సందర్భంగా తెలియజేశారు

## బిజెపి ఎమ్మెల్యేలను అడ్డుకున్న భద్రతా సిబ్బంది..



హైదరాబాద్, మార్చి 17: (వార్త నిర్భయం) తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా పాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు–భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు.కాగా.. రైతు సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిరసనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదిలాబాద్ కేంద్రంగా బీజేపీ ఎమ్మెల్యే పర్యటించారు. రైతుల నుంచి పంటల బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తగిన న్యాయం జరగాలంటే బీమా పథకం అమలు అవసరమని బీజేపీ ఎమ్మెల్యే పట్టుబట్టారు. వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేస్తున్నారు..